వర్షాలు కురవాలని గ్రామ దేవతకు పూజలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామ వెలిసిన చెప్పలమ్మ తల్లికి వరణుడు కరుణించాలని నైవేద్యంతో వైసిపి నాయకులు రాష్ట్ర ఆర్టికల్చర్ సలహాదారు ప్రసాద్ రెడ్డి.జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్. రాజుపాలెం సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి స్థానిక నాయకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెప్పలమ్మ తల్లి ఆలయం వద్ద 101 టెంకాయ సమర్పించి వరుణ దేవుడు కరుణించాలని వేడుకున్న నాయకులు ఈ కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి. చిన్ని రెడ్డి. వార్డు కౌన్సిలర్ నిఖిల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ సభ్యుడు. మర్రి సుబ్బన్న. మధు రెడ్డి, గుండం మైసూరారెడ్డి, మాజీ జడ్పిటిసి మస్తానయ్య, సురేష్ యాదవ్. మాజీ సర్పంచ్ దేవదానం, విశ్వనద్ చంటి, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

తులసిరెడ్డితో ఫోమా కమిటీ బేటీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డితో కర్నూలుకు చెందిన ఫోమా (ఫెడరేషన్ ఆఫ్ ముస్లిం కమిటీ) కమిటీ బేటీ అయింది. ఆ మేరకు కమిటీ సభ్యులు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలకు రిజర్వేషన్ కేటాయిం పులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ ఒక్కటే లౌకికవాదం పరిష్కరిస్తుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమలో నాలుగు లోక్‌సభ స్థానాలు, 15 అసెంబ్లీ స్థానాలను ముస్లింలకు కేటాయించాలని తులసిరెడ్డికి విన్నవించామన్నారు. వారి అభ్యర్థనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని వారికి తులసిరెడ్డి హామీనిచ్చారు. తులసిరెడ్డితో బేటీ అయిన వారిలో కమిటీ అధ్యక్షుడు హమీద్, సభ్యులు అన్వర్‌బాషా, అల్‌హాజ్, మహ్మద్‌బాషా, అమీర్‌బాషా, సయ్యద్‌ఖాజా, లతీఫ్, జమీర్ తదితరులు ఉన్నారు.

జేఎన్టీయూ ప్రిన్సిపల్‌గా రమణారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా రమణారెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు అనంతపురం జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి ఇదే కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా, ప్లేస్మెంట్ ఆఫీసర్ గా, వైస్ ప్రిన్సిపాల్ గా తన బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన వివిధ జాతీయ లేదా అంతర్జాతీయ పత్రికలు సమావేశాలలో 148 సాంకేతిక పత్రాలను ప్రచురించారు. ఈయనకి రెండు పేటెంట్లు లభించాయి. మరో మూడు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఈయన ఈసీఈ కోసం పాఠ్య పుస్తకాలు వ్రాసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ జి.రంగ జనార్ధన్, రెక్టార్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్ తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-సంబేపల్లె : పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్నం విద్యార్థులలో రక్తహీనత నివారణకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో రక్తహీనతను నియంత్రించడానికి, వ్యాధి నిరోధకతను మెరుగుపరచడానికి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆరోగ్య కార్యకర్తలు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు రక్త పరీక్షలు చేయడం ద్వారా హిమోగ్లోబిన్ స్థాయిని నిర్ధారించడం జరిగిందన్నారు. హిమోగ్లోబిన్ 7 గ్రాముల కంటే తక్కువగా ఉంటే సివియర్ అని, 7 నుండి 9.9 గ్రాములు ఉంటే మోడరేట్ అని, 10 నుండి 12.9 గ్రాములు ఉంటే మైల్డ్ అని, 13 నుండి 15 గ్రాములు ఉంటే నార్మల్ అని నాలుగు విభాగాలుగా వారిని విభజించడం జరిగిందన్నారు. వారిలో సివియర్ విద్యార్థులకు ప్రతిరోజు, మిగతా వారికి వారానికి ఒకసారి ప్రతి గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఆశావర్కర్ లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఆలయానికి 50వేల విరాళం

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రానికి సమీపంలోని ఏటిగడ్డ రాచపల్లి వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం అదే గ్రామం కు చెందిన గురవరాజు కుమార్తె అల్లుడు తిరుమల ప్రసాదరాజు 50వేల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యుడు వెంకట రాజు తెలిపారు తమ గ్రామంలో నూతనంగా వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని భారీ అంచనాలతో నిర్మించేందుకు గ్రామస్తులు స్థలంతో పాటు అధికంగా నిధులు సమకూర్చారు ఇంకా దాతల సహాయంతో ముందుకెళ్లి ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటరామరాజు సుధాకర వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ రోడ్డు మానస రెస్టారెంట్ సమీపంలో ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలు అయ్యాయి. కాగా క్షతగాత్రులు చిన్నాయి పల్లె గ్రామానికి చెందిన రాజారెడ్డి, సుబ్బారావు. వీరిని చికిత్స నిమిత్తం పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో రాజారెడ్డి అనే వ్యక్తి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

రాబోయే ఎన్నికల్లో మాదిగల సత్తా ఏంటో చూపిస్తాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : త్వరలో జరగ బోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల నాయకులకు మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు నగిరిపాటి చంగయ్యమాదిగ హెచ్చరించారు. గురువారం పెనగలూ రు మండలంలోని తిరుణంపల్లి,వెలకచర్ల,ఈటమార్పరం, తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి కరపత్రాలు అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ నెల 11న హైదరాబాద్ లో జరిగే విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎంఎస్పీ జిల్లా నాయకులు నగిరిపాటి యానాద య్య మాదిగ, పెనగలూరు సీనియర్ నాయకులు పశుపులేటి జయరాం మాదిగ, మండల అధ్యక్షులు తలారి శ్రీనివాసులు మాదిగ, గ్రామ కమిటి నాయకులు టంగుటూరు రమణయ్య మాదిగ,తిరుపాలు మాదిగ,పెంచలయ్య మాదిగ, సుబ్బనరసయ్య మాదిగ,మందా నరసయ్య మాదిగ,మందా శీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీ కాలుష్యంపై స్పందించండి

రూరల్ ఏఈ గైర్హాజరుపై అసహనం- ఎంఈఓ స్పందించకపోవడంపై అసంతృప్తి
పలువురు అధికారులకు చురకలంటించిన 'బాలయ్య'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) ద్వారా వెలువడుతున్న కాలుష్యం కారణంగా సమీప గ్రామాల ప్రజలు వ్యాదుల బారిన పడుతున్న నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య అధికా రులకు సూచించారు. గురువారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకట మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలయ్య మాట్లాడు తూ ఎర్రగుంట్ల రూరల్ విద్యుత్ ఏఈ ఆరు మాసాలుగా ఎవ్వరికీ కనిపించడం లేదని గుర్తుచేస్తూ మండల పరిషత్ సమావేశాల పట్ల చులకన భావన ఉన్నట్లు అర్థమవుతోందని బాలయ్య దుయ్యపట్టారు. తుమ్మలపల్లె గ్రామంలో ప్రమాదపుటంచున ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటికి మార్చాలని తాము అనేకమార్లు సూచించడమే కాకుండ పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ స్పందించకపోవడం వెనుక ఉన్న కారణాలను బహిర్గతం చేయాలని బాలయ్య డిమాండ్ చేశారు. జువారి పాఠశాలలోని ఓ విద్యార్థికి ఆధార్‌కార్డు తప్పిదాలతో అమ్మఒడి పథకం వర్తించక పోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ అంశంపై మాట్లాడేందుకు తాను ఎంఈవో శివప్రసాద్‌కు పలుమార్లు ఫోన్ చేయగా స్పందించకపోవడం ఏమిటని నిలదీశారు. ఆర్టీపీ బస్సుల కారణంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు. స్థానిక మెయిన్‌బజారు బ్యాంకు వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలకు ప్యాచ్‌వర్కులు చేపట్టాలని బాలయ్య అధికారులను ఆదేశించారు. మండలంలోని పలు శాఖల పలువురు అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాలయ్య ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరారు. పోట్లదుర్తి ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ రేషన్ బియ్యం వాహనం ఇళ్ల వద్దకు రాని కారణంగా కార్డుదారులు కూలిపనులను వదులుకొని రేషన్‌షాపుల వద్ద క్యూలైన్‌లో పడిగాపులు కాయాల్సి వస్తోందని సభ దృష్టికి తెచ్చారు. కొందరు సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో తరచూ అవాంతరాలు ఏర్పడుతు న్నాయని తద్వారా పంటల నీటి తడులకు అవరోధం ఏర్పడుతోందని విచారం వ్యక్తం చేయగా విద్యుత్ ఏఈ సుబ్బారావు స్పందిస్తూ విద్యుత్ సరఫరాలో స్వల్ప అవాంతరాలు ఉన్న మాట వాస్తవమేనని కొద్దిరోజుల్లో యధాస్థితి నెలకొంటుందని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీడీవో రంతుల్లయ్య మాట్లాడుతూ సమావేశాలకు హాజరయ్యే సమయంలో ఆయా శాఖల అధికారులు సమగ్ర తాజా సమాచారం తో రావడం ద్వారా సభ్యులకు పూర్తిస్థాయిలో సమా చారం వివరించాలని సూచించారు. సభలో ఆయా శాఖల అధికారులు తమ పరిదిలోని అంశాలను సభ్యు లకు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసీలా ్దర్ రమణారెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, మండల పరిషత్ ఏఓ త్రిమూర్తి రెడ్డి, సీనియర్ అధికారులు విష్ణు, శేఖర్, ఆర్‌అండ్‌బి ఏఈ అభిలాష్ రెడ్డి, ప్రభుత్వ వైద్యులు సాయిచరిత, జ్యోత్స్న, పశువైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం జగదీశ్వరితో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెలుగులోకి 18వ శతాబ్దం నాటి పురాతన విగ్రహం..!



విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలం రేకులకుంట గ్రామంలో ఎస్సీ కాలనీ దక్షిణం వైపు గురువారం 18వ శతాబ్దం నాటి విగ్రహము బయలు పడిందని రచయిత హిస్టోరియన్ బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు తెలిపారు. బ్రహ్మంగారి మఠం వైస్ ఎంపీపీ కూనపులి రాజశేఖర్ నాయుడు తన పొలాలను దృక్కీ దున్నుమండగా ఈ విగ్రహం బయటపడగా నాయుడు, నాయిని రమేష్ నాయుడు, పత్రామంచాల వెంకటేష్ తనకు తెలిపారని రమేష్ చెప్పారు. ఈ విగ్రహంలో ఒక మహిళ తన ఎడమచేయి వైపు ఓ చంటి బిడ్డకి చనుబాలు ఇస్తున్న ఇస్తున్నట్లుగా స్పష్టంగా కనబడుతోందని రచయిత అన్నారు..

పురాతన గాథ: 18వ శతాబ్దంలో రేకులకుంట ప్రాంతంలో పెద్ద బుచ్చినాయుడు, చిన్న బుచ్చినాయుడు అను ఇద్దరూ చంటి బిడ్డను ఎత్తుకొని కురులు ఆరబోసుకొని వచ్చిన ఓ మహిళను బలాత్కారం చేయబోయారట. దీంతో ఆ మహిళ వారికి శాపం ఇచ్చిందని రేకులకుంటలోని గ్రామవాసులు కథలుగా చెబుతున్నారు. నాయుల్లు తమను క్షమించమని వేడుకోగా ఆ మహిళ వారికి ఓ వరం ఇచ్చిందట. నా ప్రతిమను ఏర్పాటు చేసుకొని పూజిస్తే మీ వంశాంకురం అభివృద్ధి చెందుతుందని చెప్పిందని గ్రామ పెద్దలు చెబుతున్నారు..విగ్రహం గురించి మైసూర్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డికి తెలుపగా ఇది 18వ శతాబ్దం నాటి విగ్రహం అని ఆయన స్పష్టం చేసినట్లు బొమ్మిశెట్టి తెలిపారు.

ఆలయ నిర్మాణానికి అజయ్ రెడ్డి రూ.5 లక్షలు విరాళం

విశాలాంధ్ర -సుండుపల్లి : మండల కేంద్రమైన సమీపంలోని చెన్నంశెట్టిపల్లె సమీపం లో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ నూతన నిర్మా ణానికి గురువారం రాజంపేట నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ అజాంతా రాణిలు 5 లక్షలు విరాళం ప్రకటించారు ఈ సందర్భంగా యర్రపురెడ్డి అజయ్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం కానీ ఎప్పుడూ ముందుంటానని మండల ప్రజలు నన్ను నా కుటుంబాన్ని ఆశ్రయించి వచ్చిన వారికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు నీతి నిజాయితీ నిబద్ధతతో రాజకీయాలు చేయాలి కానీ కుట్రపూరిత రాజకీయాలు తమకు తెలియవని అన్నారు అనంతరం చిన్నంశెట్టిపల్లి గ్రామస్తులు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డితో పాటు టూరిజం డైరెక్టర్ అజంతా రాణి, మధుసూదన్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పనులు శరవేగంగా ఆలయ ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు దశాబ్దల కాలం నుండి ఇంత పెద్ద మండలానికి బస్టాండ్ లేకపోవడం దానిని మీరు గమనించి ఇంత పెద్ద మనసుతో రాయచోటి సుండుపల్లె మెయిన్ రోడ్డు నుండి 80 అడుగుల రోడ్డు ఏర్పాటు చేయడం, ఒక ఎకరా 48 సెంట్లు భూమిని బస్టాండ్ నిర్మాణం కోసం ప్రభుత్వానికి కొనివ్వడం మండల అభివృద్ధికి సోపానం అన్నారు ఈ కార్యక్రమంలో తోట రవీంద్ర, చిన్నంశెట్టి రమణ, రామాంజులు, జయరాం,లక్ష్మి నరసయ్య,నగేష్, నాగరాజు,జగలి సిద్ధా,నాగేశ్వర మరియు చిన్నంశెట్టిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : కనుమ పోలేరమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 17,18,19, తేదీల్లో జరగబోయే విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలకు గోడ పోస్టర్లను విడుదల చేస్తున్న దేవస్థానం మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో మైదుకూరు శాసనసభ్యులు, శెట్టిపల్లి రఘురామిరెడ్డి బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి తాహశీల్దార్ సువర్ణ దేవి కలిసి గోడ పత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కనుమ పోలేరమ్మ గ్రామ దేవతను విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా జరపాలని భక్తులకు మనోభావాలు దెబ్బ తినకుండా గ్రామ ప్రజలతో కలిసి అంగరంగ వైభవంగా నిర్ణయించాలన్నారు సూచించారు ఈ సందర్భంగా మఠం మేనేజర్ మాట్లాడుతూ అమ్మవారి విగ్రప్రతిష్ట మహోత్సవాలకు అందరూ ఆహ్వానితులేనని అందరు పాల్గొని విజయవంతం చేయాలని మూడు రోజులు పాటు వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు అభిషేకాలు గ్రామ ఉత్సవాలు ఉంటాయని ముఖ్యంగా శాసనసభ్యులు హాజరు కావాలని వారికి ఆహ్వానం కార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే పోస్టర్లను వారి చేతులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కొండ వెంకటరామిరెడ్డి, ఉమాపతి భాస్కర్ రెడ్డి రాజా నాయుడు, దిగవంత మఠాధిపతులు చిన్న కుమారుడు దత్తాత్రేయ ఆలయం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులు త్వరితగతిన పనులను పూర్తి చేయాలి :ఎంపిపి

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు మండల సర్వ సభ్య సమావేశంలో నందలూరు మండల అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాడు నేడు లో భాగంగా ప్రభుత్వ పాటశాలలో పూర్తి స్థాయిలో జరగనున్నాయని ఏంఈవో తెలియజేశారు. ఉపాధి సంబంధించి 4752 కరువు పనులకు జాబ్ కార్డులు కలిగిన వారికి 3800 మందికి పనులు కలిపించడం జరిగిందన్నారు. అలాగే 18 రకాల పండ్ల తోటలు రైతులకు పంట వేసుకొనుటకు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. 5 ఎకరాలు తక్కువ కలిగి వున్నటువంటి రైతులకు జాబ్ కార్డులు యివ్వడం జరుగుతుందన్నారు. హౌసింగ్ కి సంబంధించి 939 మంజూరు లిస్ట్ లో వుండగా శ్లాబ్ వేయనివి 14, 274 బేసిమట్టం లో వున్నాయని , 85 రూఫ్ లెవల్ లో వున్నాయని, 54 సీలింగ్ లెవల్ లో వున్నాయని, 305 ఇల్లు పూర్తి అయ్యాయని సంబంధిత శాఖాధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఏంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క శాఖ అధికారులు తమ పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎమ్మార్వో మోహన్ కృష్ణ, జెడ్ పీటీసీ ఉషా సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు అనుదీప్ జయసింహ, మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, గుణా యాదవ్, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీ అబద్ధాలు మాకు తెలుసు.. నిన్ను నమ్మం చంద్రబాబు!: ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల కేంద్రంలోని హరిత కళ్యాణ మండపం నందు మండల వైసీపీ కన్వీనర్ గజ్జల శ్రీ నివాసులరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రతినిధులతో సచివాలయం కన్వీనర్లతో గృహ సారుదులతో జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రజలకు చెప్పిన హామీల్లో 98% హామీలను నెరవేర్చారు. నవరత్నాలు పథకాలను ప్రవేశపెట్టి అమ్మఒడి, జగనన్న విద్యా దీపన, వసతి దీవన, వైయస్సార్ చేయూత, వైయస్సార్ పెన్షన్, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ రైతు భరోసా, నాడు నేడు, పేదలందరికీ ఇల్లు, పెన్షన్ పెంపు, పథకాలను ప్రవేశపెట్టారు. రాజంపేట నియోజకవర్గంలో దాదాపు 1215 కోట్లు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. ఇక టీడీపీ నాయకుల విషయానికోస్తే ఒంటిమిట్ట మండలంలో ఉప మండల అధ్యక్షురాలు గీతా ఓటును బ్రతికుండగానే చనిపోయినట్లు తీయించారని ఇలా రాజంపేట నియోజకవర్గంలో దాదాపు 9 వేల ఓట్లను మరణిం చారని తీసేయడానికి ప్రయత్నించగా సంబంధిత అధికారులకు వైఎస్ఆర్‌సీపీ పార్టీ నుండి వివరణ కోరామని ఓట్ల తొలగింపు పై అధికారులు విచారణ జరుపగా మరణించిన వ్యక్తుల ఓట్లు దాదాపు 2 వందల ఓట్లు ఉన్నట్లు తెలిందన్నారు. తెలుగుదేశం నాయకులు ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సమాజంలో చాక చక్యంగా ముందకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరుగంరెడ్డి సుబ్బారెడ్డి, వైయస్సార్‌సిపి పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి, ఒంటిమిట్ట మండల జెసిఎస్ కన్వీనర్ రఘురాం రెడ్డి, వైస్ ఎంపీపీ గీతా, ఎంపీటీసీ నారాయణ రెడ్డి, సర్పంచులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఓబుల్ రెడ్డి, శివ నారాయణ, వెంకట్ రెడ్డి, పన్నీరు చంద్ర, భాషా, సుజాత, మట్టపంపల్లి భాషా, శేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు గృహ సారథులు సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయడం జగన్ నైజం: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమీ లేదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తారు.మద్యం టెండర్లలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తప్పు చేశాడని కేసులు బనాయించేందుకు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు ఘటనల పైన కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారని అన్నారు. చివరికి బాబుకు బెయిల్ తథ్యంమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టారని, నిరాధారమైన ఆ కేసు నిలబడదని అన్నారు. జీవోలు ఇచ్చిన అజయ్ కల్లాం రెడ్డిని జగన్ రెడ్డి ఇంతవరకు కనీసం విచారణ చేపట్టలేదని అన్నారు.నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ. 24 వేల కోట్లు దిగమింగావ్ జగన్ రెడ్డి నీకు సిగ్గుగా లేదా టిడిపి ప్రభుత్వం పై చంద్రబాబుపై నిందలేస్తూ మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. ఫ్రీ విలేజ్ ఫీజు తగ్గించారనే ఆరోపణ పచ్చి అబద్ధమని తెలిపారు. విస్తరిల ఏర్పాటు వాటి అనుమతులకు సంబంధించి నాటి టీడీపీ ప్రభుత్వం ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ చీఫ్ జస్టిస్ లు, చార్టెడ్ అకౌంటెంట్ కమిటీ సూచనల ప్రకారమే వ్యవహరించిందని వివరించారు.కల్తీ మద్యం అమ్ముతూ జగన్ రెడ్డి దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడని, 30 వేల మంది బలైపోవడానికి కారణమయ్యారని అన్నారు. జగన్ రెడ్డి తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం లేకపోయినా తాడేపల్లి ప్యాలెస్ కు మాత్రం వేల కోట్లు చేరుతున్నాయని ఆరోపించారు.అధికారంలోకి వస్తే మధ్యాన్ని పూర్తిగా నిషేధిస్తామని ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మద్యం టెండర్లలో చంద్రబాబుపై బురద చల్లడం హాస్యాస్పదమని, పైశాచికత్వానికి నిదర్శనమని తెలియజేశారు. నిరాధారమైన తప్పుడు కేసులతో బాబును ఏమీ చేయలేరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ-సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రీ సర్వే కార్యక్రమం ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని, ఈ దిశగా అధికారులు సమన్వయంతో పనిచేసి రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నమయ జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం, రీ సర్వే కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, కె ఆర్ఆర్ సి ఎస్ డి సి శ్రీలేఖ, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో రీ సర్వే పనులు నిర్దేశించిన గడువు లోపల పూర్తిచేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని ఇందుకు ఆర్డీవోలు, తహశీల్దార్లు రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. కోర్టు కేసులను జాగ్రత్తగా పరిశీలించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సర్వేను పూర్తిచేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన స్మశాన వాటికల స్థలాలకు వెంటనే హద్దులు చూపించాలని తహసిల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిప్యూటీ తహసిల్దార్ క్రాంతి కుమార్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మార్నింగ్ విజిట్ చేసిన కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా 13వ డివిజన్ ఓంశాంతి నగర్ అరవింద్ నగర్ ప్రాంతాలను సానిటేషన్ విభాగ అధికారులు ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు సంబంధిత కార్పొరేటర్ రామ లక్ష్మణ రెడ్డితో కలిసి పరిశీలించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ వరకు ఏర్పాటు చేసినటువంటి డ్రైనేజీ యొక్క లెవెల్స్ పరిశీలించి ఆ యొక్క కాలవల నుండి మురికి నీరు సజావుగా వేలుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. డివిజన్ నందు రోడ్లపై పాయింట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు డివిజన్ నందు జరిగినటువంటి పనుల యొక్క వివరాలను పరిశీలించి రోడ్డు మరియు డ్రైనేజీ పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం 26వ డివిజన్ మాసాపేట సర్కిల్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు డివిజన్ నందు 100% ఇంటింటి సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అనంతరం వాటిని సెగ్రిగేషన్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెలక్షన్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఈఎల్ఎస్ఆర్ యొక్క పనులను త్వరగా పూర్తిచేసే ప్రజలకు వాటి నుండి నీటి సరఫరా అందజేసేలా ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామలక్ష్మణ రెడ్డి, కరిముల్లా, రాజేష్, ఫిట్టర్ రాము, సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

ఉచిత మెగా ఆర్థోపెడిక్ శిబిరం పేదలకు వరం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జిల్లా పరిషత్ ఛైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి అదేశాల మేరకు 5 నవంబర్ ఆదివారం రోజున రాజంపేట మండలంలోని అకేపాటి పౌండేషన్ అధ్వర్యంలో జరిగే ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా స్థానికులలో చైతన్యం తీసుకురావాలని సంబంధిత సిబ్బందిని ఎంపిడిఓ జాషువా అదేశించారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయం పైన ఉన్న సమావేశ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీళ్లు, మెడ, నడుము, భుజం, మోచేయి, మోకాలు, ఎముకలు, కండరాలు, చిన్న పిల్లలు కు ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా విలువైన మందులు అందజేస్తారన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ,మండల విద్యాశాఖ అధికారి-2 సుందరంబాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అవినీతి ఏఈ మాకొద్దు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర మున్సిపాలిటీ పై తిరుగుబాటు మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మున్సిపల్ చైర్మన్ ఆదేశాలను బేఖాతర్ చైర్మన్ సొంతవార్డులో డ్రైనేజీ పనులు ఎస్టిమేషన్ ఇవ్వాలని చెప్పిన నిర్లక్ష్యం చేశాడని ఆరోపణ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పనుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.అవినీతి ఏ ఈ మాకొద్దు అంటూ టేబుల్ అజెండాలో పొందుపరిచిన మున్సిపాలిటీ చైర్మన్ మాచునూరు చంద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధికారం ప్రతిపక్షాలు ఏకమై అవినీతి ఏఈ మున్సిపాలిటీకి వద్దని తీర్మానం అంగీకరణ చేశారు. మున్సిపాలిటీలో పలు సమస్యలపై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఏకరువు ప్రతి వార్డులో తిరిగి స్థానిక కౌన్సిలర్తో పాటు సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మునిసిపల్ మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఈ నెల 17, 18, 19 మూడు రోజుల పాటు నంద్యాలలో జరిగే ఎపి మహిళా సమాఖ్య రాష్ట్ర మహాభలను విజయవంతం చేయాలని ఎపి మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు నంద్యాల సరోజమ్మ పిలుపునిచ్చారు.గురువారం పుల్లంపేట మండలంలోని కేతరాజుపల్లి గ్రామంలో రాష్ట్ర మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే ఎపి మహిళా సమాఖ్య ఎకైక లక్ష్యం అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ రాష్ట్ర మహాసభ లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఎపి మహిళా సమాఖ్య మండల కార్యదర్శి విజయదుర్గ, బుజ్జమ్మ,చిన్నమ్మ,హరిత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొని కరపత్రాలు విడుదల చేసిన వారిలో ఉన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



తలకిందులుగా తపస్సు చేసినా పులివెందులలో టీడీపీ గెలువదు

విశాలాంధ్ర-పులివెందుల: తలకిందులుగా తపస్సు చేసినా పులివెందుల నుంచి గెలువడమనేది అసాధ్యమని వైసీపీ వెల్లడించింది. టీడీపీ కార్యాలయం సందర్భంగా ఆ పార్టీ పులివెందుల ఇన్‌చార్జి బిటెక్ రవి చేసిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో వైసీపీ ఖండించింది. ఆ మేరకు స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ లో గురువారం చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ స్థానంతో పాటు కడప ఎంపీ స్థానాన్ని టీడీపీ అభ్యర్థులు కైవశం చేససుకోవడానికి తాము రాజశ్యామల యాగం నిర్వహిం చామని బిటెక్ రవి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. ఎన్ని యాగాలు చేసినా పొర్లుదండాలు పెట్టినా పులివెందుల, కడప లోక్‌సభ స్థానం నుంచి కనీసం టీడీపీ డిపాజిట్ కూడా దక్కించు కోలేర న్నారు. కేవలం అధినాయకత్వం మెప్పుకోసం పులివెందులలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిం చారన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సామాజిక బస్సు యత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు వ్యవహారంలో కోట్లాది రూపాయల కుంభకోణాలకు పాల్పడిన చంద్రబాబు కేవలం ఆరోగ్య రీత్యా బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. కోట్లాది రూపాయ లు ఖర్చు చేసి ఢిల్లీ నుంచి న్యాయవాదులను పిలిపించుకుని బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యా యన్నారు. ఇటీవల కాలంలో మాజీ చంద్రబాబు పర్యటనలో భాగంగా పులివెందులకు చేసిన ఖర్చు ఇతర అభివృద్ధికి ఉపయోగించే బాగుండునని తెలిపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు పక్కన ఉన్న టీడీపీ నాయకులు సిగ్గుతో తలదించుకోవాల్సి ఉందన్నారు. అభివృద్ధి లేదని టీడీపీ నాయకులు నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని టీడీపీ నాయకులకు హితవు పలికారు. కార్యక్రమం లో వాల్మీకి కార్పోరేట్ డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, రంగనాథస్వామి ఆలయ కమిటీ సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, వైసీపీ నేత సోపాల వీరా పాల్గొన్నారు.

ఘనంగా మహబూబ్ సుబహాని ఉరుసు

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని పరమట వీధులో వెలిసిన శ్రీమహబూబ్ సుబహాని. ఖుత్ బేరబ్బాని అబ్దుల్ ఖాదర్ జిలానీ దస్తగిరి స్వామి వారి ఉరుసు మహోత్సవం గురువారం రాత్రి దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పెద్ద దర్గా పీఠాధిపతులు ముహమ్మద్ ఫైజల్ గఫ్ఫారిషా ఖాద్రి చేతుల మీదుగా ఉరుసు జెండాను నగరంలోని పూరవీధుల్లో మేళ తాళాలతో జెండా ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గంధం ఎక్కించి ప్రత్యేక (పూజలు) ఫఆతఎహ నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నగరం నగరం నుంచే కాకుండా మండల పరిసరాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో దర్గాకు చేరుకొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వధూవరులకు ఆశీస్సులు

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక ఎస్‌సిఎస్ ఆర్ కల్యాణ మం డపంలో గురువా రం జరిగిన ఓ వివాహ వేడుకలకు హాజరైన పలువురు రాజకీ య ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. పులివెందు లకు చెందిన రొటేరియన్, ఉపాధ్యాయుడు మొలకల నాగేశ్వరెడ్డి కుమారుడు కీర్తిమనోజ్‌రెడ్డికి ప్రవీణారెడ్డితో వివాహమైంఇ. ఈ నేపథ్యంలో వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మాజీ రాజ్యసభ సభ్యులు, వీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఫ్రీలాన్స్ జర్నలిస్టు వైసి సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు టవర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విద్యుత్ శాఖ అధికారులు 33 కేవీ విద్యుత్ తీగలకు సంబంధించి టవర్ల ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, చాగల మర్రి-రాయచోటి జాతీయ రహదారుల నిర్మాణ నేప థ్యంతో పాటు పట్టణంలోని పలుచోట్ల ప్రమాదాల నివారణకు వీలుగా ఎత్తయిన టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 9 టవర్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 7 చోట్ల పూర్తి అయింది. స్థానిక బైపాస్ రోడ్డు ఫిల్లింగ్ స్టేషన్ వద్ద 2, సున్నపుబట్టీల ప్రాంతంలో మైలవరం దక్షిణ కాల్వ సమీపంలో 3, ఎస్టేట్‌లో 2 టవర్లను ఇప్పటికే ఏర్పాటు చేశారు. వేంపల్లె రోడ్డులోని కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపం లో మరో 2 టవర్లు ఏర్పాటు కానున్నాయి. వీటి ఏర్పాటు ద్వారా ఎలాం టి ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అధికారులు భావిస్తున్నారు.

విద్యుత్ కార్యాలయాలను తనిఖీ చేసిన ఎస్ఈ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.రమణ ఒంటిమిట్ట, సిద్దవటం విద్యుత్ కార్యాలయాలు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులు మరియు సిబ్బంది సాధారణ విధులను పర్యవేక్షించారు. నిర్దిష్ట సమయంలో విధులకు తప్పక హాజరు కావాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కేటాయించిన ప్రదేశాల్లో నివాసాలు ఉండాలని గట్టిగా హెచ్చరించారు. అందుబాటులో ఉంటూ ప్రజల విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలియజేశారు. విద్యుత్ అంతరాలు అధికంగా ఉన్నా యి. ఒక నెల టైం ఇస్తున్నాను అంతరాయాలు తగ్గించుటకు అవసరమైన పనులు చేయండి. రేపు నెల మరలా వస్తాను, అప్పటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెద్ద దర్గాలో మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావాలని పెద్ద దర్గాలో పూజలు చేశామని పెద్ద దుర్గా స్వామి దీవెనలతో మా నాయకులు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశామని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ యువ నాయకులు మన్మోహన్ రెడ్డి లు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మా నాయకులు ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని అమీన్ పీర్ పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలను అధిగమించాలని ప్రార్థన నిర్వహిం చామని తెలిపారు. టిడిపి తిరిగి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వంతో ప్రజలు అతలాకుతల మయ్యారని ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వం ఎంతైనా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, వెంకటేష్ యాదవ్ నాయకులు ఓబుల్ రెడ్డి, నవికోట శీను, మామిళ్ళ శివ, గంధం లక్ష్మణ్, జయరామి రెడ్డి, ఉక్కాయ పల్లె రాజు, రెహమాన్, ఇమ్రాన్ అల్లి హరినాథ్ రెడ్డి రాయల్ కరిముల్లా ఇప్పర్ల నాగేంద్ర నాయుడు మీనాక్షి, స్వర్ణలత, మన్నూరు సురేష్, చిప్పగిరి శీను పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రతి గ్రామాలకు బ్రహ్మ సాగర్ నీరు రక్షిత మంచినీరు అందాలని అధికారులు కూడా రాబోయే ఈ ఆరు నెలలు మంచినీరుకు నిధులు ఖర్చు చేయాలని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సమాసానికి అధ్యక్ష వహించిన మండల అధ్యక్షులు, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, ఉద్దేశించి శాసనసభ్యులు, శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని బ్రహ్మ సాగర్ రక్షిత మంచినీరు ప్రతి గ్రామాలకు అందాలని బ్రహ్మ సాగర్ నీటిని కూడా చెరవులకు ఆపే విధంగా చూస్తామని రైతుల కూడా పంటలను చూసి వేయించుకోవాలన్నారు అధికంగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని అధికారులు పనితీరు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సమావేశంలో ఆయన చర్చించారు భూ సర్వే ద్వారా రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని హౌసింగ్ గృహాలు కూడా పూర్తి చేసే విధంగా చూడాలని ప్రస్తుతం 860 మండలంలో సాంక్షన్ అయ్యాయని 440 పూర్తయ్యాయని మరొక కొన్ని బేస్ మాటలో కొన్ని స్లాబ్ లెవల్ అయ్యాయని శాసనసభ్యులకు హౌసింగ్ అధికారి తెలిపారు. త్వరలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. విద్యాశాఖసమస్యపై పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాఠశాలల్లో మనబడి నాడు నేడు పనులు పూర్తిచేసి విద్యార్థుల యొక్క హాజరు పరిశీలన చేయాలన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వివరాలు ఎంత మంది కంటి వైద్య పరీక్షలు చేశారో వివరాలు తెలపాల న్నారు. జడ్పిటిసి రామ గోవిందరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాలలో విద్యుత్ సమస్యలు దృష్టికి వచ్చాయని సమస్యలు పరిష్కరించే విధంగా ఆ శాఖ అధికారులు దృష్టి పెట్టి పాత లైన్లు తొలగించి కొత్త లైన్లను ఏర్పాటు చేసి ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలన్నారు ఉపాధి ద్వారా పనులు కూడా వేగవంతం చేయాలని ప్రజా పంపిణీ కూడా రైస్ పంపించే విషయంలో దృష్టి పెట్టాలని ఆయన సమావేశం చర్చించారు. పలువురు ప్రజాప్రతినిధులు రెవిన్యు తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్లు కోడలి నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు అక్రమాలను తొలగించాలని పలుమాలు అధికారులు దృష్టికి తీసుకొచ్చిన అధికారులు స్పందించడం లేదని ఎమ్మెల్యే వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డిఈ వేణుగోపాల్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి, వెంగమునిరెడ్డి తాహశీల్దార్ సువర్ణ దేవి సాకార పరపతి సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మండల కన్వీనర్, రాజా నాయుడు మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భర్త మన్యం శంకర్ రెడ్డి వైఎస్ఆర్పిపి నాయకులు వెంకట్రారామిరెడ్డి పాలరామి, ఉమాపతి భాస్కర్ రెడ్డి, రామ గురివి రెడ్డి, సిద్ధ సిద్ధారెడ్డి, పుల్లలచెరువు రమేష్ రెడ్డి, జోగయ్య, నాయకులు వివిధ శాఖ

అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైన అన్నమాచార్య విద్యార్థులు

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక అన్నమాచార్య ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులు జేఎన్టీయూ అంతర్ విశ్వవిద్యా లయ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీ ఈ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న మనోజ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న మసూద్ బీ అనే మరియు కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న మల్లేశ్వరి అనే విద్యార్థులు ఇటీవల తిరుపతిలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గంబూషియా చేప పిల్లల విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అర్బన్ పరిధిలోని విజయ హెూమ్స్ దగ్గర నీటి కుంటలో అలాగే చిన్నకూ డాల దగ్గరలోని నీటి కుంటలో సింహాద్రి పురం మండలం బలపనూరు గ్రామము లోని శివాలయం దగ్గర చెరువులో దోమల నియంత్రణ కోసం దోమ లార్వాను ఆహారంగా తీసుకొనే గంబూసి యా చేప పిల్లలను విడుదల చేసినట్లు . మలేరియా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. అయన మాట్లడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల చేప పిల్లలను విడుదల చేశామన్నారు. వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయని ఈ సీజన్‌లో దోమల వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటా యన్నారు.. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియాతో పాటు విష జ్వరాలు ప్రబలుతుంటాయని తెలిపారు. అందుకనే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది దోమల సంఖ్యను నియంత్రించేందుకు, వాటిని నాశనం చేసేందుకు ఈ సీజన్‌లో చెరువులు, చిన్న చిన్న కుంటల్లో, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో గంబూసియా చేపలను వదులుతుంటామని వెల్లడించారు..గంబూసియా చేపలు దోమల్లాగే తక్కువ నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లోనూ పెరుగుతాయని ఇవి చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే వీటిని నీటిలోకి వదులుతారన్నారు . దీంతో ఇవి దోమల లార్వాను తిని పెరుగుతాయన్నారు.ఈ చేపలకు ఆకలి ఎక్కువ. అందువల్ల కొంచెం వయస్సు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150కి పైగా దోమల లార్వాలను తినగలవని,. దీంతో దోమలు పెద్దగా అవకముందే చనిపోతాయని వివరించారు.. ఇలా గంబూసియా చేపలతో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చని, ఆడ చేప 7 సెం.మీ,మగ చేప 4 సెం.మీ ఉంటుందన్నారు..పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ వరకూ ఉంటాయన్నారు..ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాలను హరించి వేస్తాయని, దీని ద్వారా దోమల నియంత్రణ జరుగుతుందన్నారు. కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్. లక్ష్మి ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ,రామాంజనేయులమ్మ పాల్గొన్నారు.

8న విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ను ప్రయివేట్ పరం చేయొద్దని నవంబర్ 8 న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.దస్తగిరి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, పీడీఎస్ఓ రాయలసీమ కన్వీనర్ ఓబులేసు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధక్షులు డేవిడ్ రాజులు పిలుపినిచ్చారు. బంద్‌కు సంబందించిన పోస్టర్లను గురువారం పాలిటెక్నిక్ కాలేజ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యయన్నారు. బ్రాహ్మని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్తాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యంతో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్తాపన చేసిందన్నారు. అది కూడా నిర్మాణం జరగడంలో సంకటంగా ఉందన్నారు.డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఏంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ కు వలస వెళుతున్నారని, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమనే పరిశ్రమ పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే నీళ్లలేక వర్షాలు లేక కరువుతో వున్నా ఈ ప్రాంతం కడప ఉక్కు పరిశ్రమా వస్తే భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాది దొరుకితిందన్నారు. అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి నవంబర్ 8 నా జరిగే బంద్ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చురు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కె తలమాణికంగా వున్నా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయడానికి కేంద్ర సిద్ధపండిదని, అయితే ఛత్తిస్ ఘడ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని కేంద్ర బిజెపి నాయకత్వం అక్కడ దొరికే ఇనుప ఖనిజం తో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగం లో నిర్మిస్తామని ఎన్నికల వేల హామీ ఇచ్చిందన్నారు.కాబట్టి ఇదంతా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయాలా కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం విశాఖ ఉక్కును బలి చేస్తున్నారని దీని తిప్పి కొట్టెందుకు నవంబర్ 8న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ ను జయప్రదం చేయని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు మల్లిఖార్జున, అరుణ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలోని మద్యం తయారీ, అమ్మకాలపై సీబీఐ విచారణ చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, టిడిపికి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మేకల బాబు, టిడిపి రాష్ట్ర జంగం సాధికార సమితి కన్వీనర్ కే. ఉమాకాంత్ మాట్లాడుతూ నాలుగున్నరెళ్ళలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి.. మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటని అన్నారు. నాలుగున్నరెళ్ళలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి, నిస్సిగ్గుగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ, మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటు న్నాడన్నారు. రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్‌లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగల్లు ఘటనలపైనా కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారన్నారు. చంద్రబాబుకు బెయిల్ తధ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టడంతో జగన్ దిగజారుడుతనం తేటతెల్లమైందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలోని మద్యం అమ్మకాలు, తయారీ సరఫరా డిస్టలరీస్ పై సిబిఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు, టిడిపి నాయకులు అమర్నాథ్, అనిల్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ నేతలపై అక్రమ కేసులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని ప్రగల్బాలు పలికి, అధికారం లోకి రాగానే నిషేధం గాలి కొదిలి జగన్ అనుచరులే కల్తీ మద్యం తయారీ, అమ్మకాలు సాగిస్తు ఈయన పాలనలో మద్యం పాలసీ, మద్యం రకాలతో ప్రజలు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా గురువారం బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అధ్వర్యంలో కడపలోని పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి , అక్రమ కేసులపై నిరసన తెలిపిన అనంతరం యాటగిరి రాంప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ప్రజాగ్రహంతో రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి దొంగే దొంగ అన్న చందంగా చంద్రబాబు, కొల్లు రవీంద్ర లపై మద్యం అక్రమ కేసులు బనాయిం చారని. అక్రమ మద్యం పాలసీ నిజమైతే నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం ఏమి చేస్తున్నదని ప్రశ్నించారు.స్కిల్ కేసుతో పాటు చంద్రబాబుపై మోపిన అన్ని కేసులు మాఫీ కానున్నాయని తెలిసి కొత్తగా మద్యం కేసు బనాయించిన సంగతి ప్రజలందరికీ తెలుసునన్నారు. ప్రస్తుత అధికారులు ఫిర్యాదు చేయడం సిఐడి కేసు నమోదు చేయడం జగన్ సర్కార్ లో ఆనవాయితీగా మారిందన్నారు. అందులో భాగంగా మాజీ మంత్రి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్రపై చంద్రబాబు తో కలిపి అక్రమ మద్యం కేసు నమోదు చేశారని ఆరోపించారు. కోర్టులో ఏ కేసు నిలబడదని అధికారులు జైలుకెళ్లడం తధ్యమని ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని న్యాయస్థానాలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రావు, భరత్ కుమార్, సుబ్బరాయు డు, ఆవుల వెంకటేష్, గడ్డం శీను, రాయుడు, వర్ది బోయిన రాము, తదితులున్నారు.

కడప రైల్వే స్టేషన్‌లోని గూడ్స్‌ను కృష్ణాపురంకు తరలించ వద్దు

విశాలాంధ్ర- కడప రూరల్ : కడప రైల్వే స్టేష న్ లోని గూడ్స్ షేడ్ ను కృష్ణాపు రంకు తరలించ వద్దని గురువారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో జిల్లా పర్యటనకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే గుంతకల్ డీసీఎం మనోజ్‌కి హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్ష కార్యదర్శులు కేసీ. బాదుల్లా, ఎస్. మహబూబాషా, మేస్త్రీలు పాలయ్య, శీను, చిన్న ఓబు లేసు, గంగయ్య, నాగేంద్ర, సూరి, సుబ్బరామ్, రంగనాయకులు, మల్లిలు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు వివరిస్తూ గత కొన్ని నెలలుగా కడప రైల్వే స్టేషన్ ఆవరణలో గూడ్స్ షేడ్ ఫ్లాట్ ఫామ్ పనులు నెమ్మదిగా కొనసాగడం మూలంగా గూడ్స్ షేడ్‌కు రావాల్సిన వ్యాగన్ (రేకు) బియ్యం,ఎరువులు తగ్గిపోవడం జరుగుతున్న దన్నారు,దీని మూలంగా హమాలీలకు ఉపాధి దెబ్బతిం టున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. 40 సంవత్సరాల పైబడి కడప రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న గూడ్స్ షేడ్ ను కృష్ణాపురం తరలించడం సరైంది కాదన్నారు. కృష్ణాపురం రైల్వే స్టేషన్ నందు మౌలిక వసతులు, సరైన రోడ్డు మార్గం లేదని గూడ్స్ షేడ్ నమ్ముకొని ఉన్న హమాలి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు పడతారని విజ్ఞప్తి చేశారు.

పారిశుద్ధ కార్మికుల ఇళ్ల తొలగింపు దారుణం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాసాపేటలో రోడ్ల విస్తరణ పేరుతో పారిశుద్ధ కార్మికుల ఇళ్లను కూల్చడం, పురాతన ఆలయాలను తొలగిం చడం దారుణమని జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారి శుద్ధ కార్మికుల ఇల్లు తొలగింపుకు ప్రధాన కారణం అధికార ప్రజా ప్రతినిధులు అని విమర్శించారు. స్థానికంగా ఉండే నాయకులు స్వలా భం కోసం పనిచేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలిసి, తెలియకుండా ఆయన అనుచరులు చేస్తున్న దురాగతాలను వెలికి తీస్తామని హెచ్చరించారు. పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బాధితులు గోవిందమ్మ, లక్ష్మీదేవి, గౌరీ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 'పిడికెడు బియ్యం' కార్యక్రమం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యం లో "స్టూడెంట్ బెస్ట్ ప్రాక్టీసులో" భాగంగా దీన జనోద్ధరణ పథకం క్రింద "పిడికెడు బియ్యం" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విధ్యార్థులలో మానవత దృక్పథాన్ని, ఇతరులకు సహకరించే గుణాలను పెంపొందించడం. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరూ వారికి తోచినంత బియ్యాన్ని కళాశాలకు ఇచ్చారు. ఆ బియ్యాన్ని కళాశాల వారు వృద్ధాశ్రమాల లేదా అనాథ శరణాలయాలకు ఒక్కరోజు అన్నదానంకు వితరణగా ఇస్తారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ రావు, డాక్టర్ సులోచన, శివారెడ్డి, బాబు రవిచంద్ర, నగేష్, మల్లిఖార్జున, పర్విన్, గురమ్మ, ఈశ్వరయ్య, నవిత, మధు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల సొంతింటి కల సాకారం

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి జగన్‌తోనే పేదలకు సొంతింటి కల సాకారమవుతందని వైసీపీ కడప పార్ల మెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. లింగాల గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గృహాన్ని ఆయన తో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపీటీసీ లక్ష్మినారాయణమ్మలు ప్రారంభించారు. గృహ యజమాని విజయప్రసాద్ దంపతులకు నూతన వస్త్రాలతో పాటు రూ.50001లు నగదును చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ కాలనీ అభివృద్ధికి తన వంత సహాయం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రజా సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్ కృషితోనే నేడు పేదలందరూ సొంతింటిని సమకూర్చుకుంటున్నార న్నారు. పేదల తరుపున ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

'మహాశక్తి'తో మహిళలకు ప్రయోజనం

ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం- అన్నదాతలకు ప్రతిపటా రూ.20వేలు సాయం- టీడీపీని గెలిపించాలని 'భూపేష్' పిలుపు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ మహిళల అభ్యున్నతికై మినీ మేనిఫెస్టోలో పొందుపరి చిన మహాశక్తి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నా రు. స్థానిక పురపాలిక పరిధిలోని కటికబజారు, శాంతినగర్ ప్రాంతాల్లో గురువారం భూపేష్ సారధ్యంలో బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. మహిళలకు జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచి తంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడంతో పాటు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 మహిళల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని 18 నుండి 59 ఏళ్ల మధ్య వయసు కలిగిన ప్రతి మహిళకు ఈ మొత్తం జమ అవుతుందని ఈ సందర్భంగా భూపేష్ ఆయా ప్రాంతాల మహిళలకు వివరిం చారు. అలాగే తల్లికి వందనం కింద ప్రతి తల్లికి ఏటా రూ.15వేలు అందిం చడం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకునేందుకు అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందని భూపేష్ గుర్తుచేస్తూ జరుగనున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లో నాయకులకు ఘనస్వాగతం లభించింది. కొందరు తేనేటి విందు మరికొందరు అల్పాహారం ఏర్పాటు చేశారు. భూపేష్ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడం ద్వారా తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని అభ్యర్థించడం కనిపించింది. చంద్రబాబు అక్రమ అరెస్టు, మధ్యంతర బెయిల్ తది తర అంశాలను పలువురు భూపే ష్ వద్ద ప్రస్తావించడం గమ నార్హం. కటికబజారులోని పలువు రు పలు సమస్యలను భూపేష్ దృష్టికి తేగా తాము అధికారంలోకి రాగానే వెంటనే వాటిని పరిష్కరిం చడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా దీర్ఘకాలిక వ్యాధులతో ఇండ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని పరామర్శించి వారి యోగక్షేమాలను భూపేష్ అడిగి తెలుసుకోవడం విశేషం. కార్యక్రమం లో పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, స్థానిక శ్రేణులు సూరి, రామసుబ్బయ్య, లక్షుమయ్య, వీర, వెంకటేష్, సాంబ, రామాంజనేయులు, ఓబు లేసు, మునిస్వామి, ఖాసిం, గంగరాజు, విజయ్‌కు మార్, అనిల్, రెడ్డయ్య, చిన్న, మహేంద్ర, అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

వాలీబాల్ జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి లోని జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల, అలిమాబాద్ నందు ఉమ్మడి కడప అండర్-14 బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలు జరిగాయని కడపజిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ అరుణకుమారి, అన్నమయ్య జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ వసంత, సెక్రెటరీ నరసరాజు ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. బాలుర విభాగంలో రాయచోటి, బాలికల విభాగంలో కడప జట్లు విజేతలుగా నిలిచాయని వారు తెలిపారు. ఈ ఎంపికల్లో ఎన్నికైన క్రీడాకారులు అరకులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉందని వారు తెలిపారు. ఈ ఎంపీకల్లో జిల్లాలోని 10 నియోజకవర్గ జట్లు పాల్గొన్నాయి అని తెలిపారు. ఈ ఎంపీకల్లో పీడీలు వీరంజనేయులు, రెడ్డెయ్య, అమరనాథరెడ్డి, చక్రపాణి, ఆంజనేయులు, రవీంద్ర రాజు, రమేష్ నాయక్, ఫయాజ్, రామచంద్ర, ఓబులేసు, ప్రదీప్, ఖలీమ్ భాష తదితరులు పాల్గొన్నారన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -మదనపల్లి: మాజీ ఎమ్మెల్యే, మదనపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు షాజహాన్ బాషా నేతృత్వంలో నేడే శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. షాజహాన్ బాషా ఆదేశాల మేరకు స్థానిక బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలు స్వామి నాగూర్ వలి, నవీన్ చౌదరి, బాలమాలి శేఖర్, నాగమణి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలోని అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో శేష్ మహల్ వెనుక చలపతి డాక్టర్ ఇల్లు సమీపమున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గుండె జబ్బులు, బీపి, షుగర్, థైరాయిడ్ దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగు తుందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.సి.సందీప్, డాక్టర్ ఇ.అంకితా రెడ్డి, డాక్టర్ ఇ.జాన్ ఇసాక్, డాక్టర్ మనోహర్ కుమార్ లు పాల్గొంటారన్నారన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కస్తూరి రాజు గారి పల్లి పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతుండగా గురువారం దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులో తీసుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ ప్రాంతాలలో నాటసార సావురాలపై తనిఖీలు నిర్వహిస్తుండగా పేకాట రాయుళ్లు దొరికారని వీరి వద్ద నుంచి 25200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈరు ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

8న క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - సుండుపల్లి: ఈనెల 8వ తేదీన జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు తెలుగు హిందీ ఇంగ్లీష్ మండల స్థాయి లాంగ్వేజ్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు హిందీ భాష ఉపాధ్యాయులు మహబూబ్ బాషా వారి తండ్రి జ్ఞాపకార్థం వారి ఆర్థిక సహాయంతో ఈ పోటీల్లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ప్రతి ప్రభుత్వ పాఠశాల నుండి ఇద్దరూ పదవ తరగతి విద్యార్థులు పాల్గొనాల్సిందిగా వారు కోరారు మొదటి బహుమతి 2000 రూపాయలు రెండవ బహుమతి 1500 రూపాయలు మూడవ బహుమతి 1000 రూపాయలు ఉంటుందని వారు తెలియజేశారు కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు

అతివేగానికి కళ్ళెం వేయండి

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు బస్టాండ్ నందు అతివేగం కారణంగా ఇటీవల ఎన్నో దురదృష్ట సంఘటనలు ప్రమాదకరమైన రీతిలో జరిగాయని, వీటిని అరికట్టడానికి స్పీడ్ బ్రేకర్ల ఉపయోగం ఎంతైనా ఉందని, గురువారం నందలూరుకు విచ్చేసిన రాజంపేట ఎమ్మెల్యే దృష్టికి నందలూరు పంచాయితీ ఉపసర్పంచ్ ఇబ్బు, విద్యార్థి విభాగ అధ్యక్షుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డిలు తెలపాటర. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఒక వారం రోజుల్లో పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకరించిన నందలూరు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకి, నాయకులకి ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధికి జనసేనకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి

విశాలాంధ్ర-నందలూరు :: రాజంపేట నియోజకవర్గం జన సేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకట రమణ ఆధ్వ ర్యంలో గురువారం మండలంలో 119 వ రోజు పవన్ అన్న ప్రజా కార్యక్రమాన్ని నిర్వహిం చి జనసేన పార్టీ రూపొందిం చిన కరపత్రాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య ,జనసేన నాయకులు భాస్కర పంతులు, వీరయ్య ఆచారి, గోపి,చౌడయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, గోవర్ధన్, కిషోర్ ,వెంకటసుబ్బయ్య ,జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పీలేరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా జమీల గౌస్

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా జమీల గౌస్ ఏకగ్రీవంగా సీనియర్ జర్నలిస్టు పఠాన్ జాకీర్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జమీల గౌస్ మాటలాడుతు పీలేరు ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగినాయని తెలిపారు. గత సుదీర్ఘ కాలంగా పీలేరు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయులు సంయుక్తంగా కలసి ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారని, నూత నంగా ఏర్పడిన పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి,నూతన పాలకా వర్గాన్నికి తమ సలహాలు,సూచనలు ఉంటాయని,అలాగే పాత్రికేయుల సమస్యల పై తమ వంతు కృషి చేస్తామని జమీల గౌస్ తెలిపారు.

అభివృద్ధికి సోపానాలు గ్రామ, వార్డ్ సచివాలయాలు: కలెక్టర్

విశాలాంధ్ర-గాలివీడు: అభివృద్ధికి సోపానాలు గ్రామ, వార్డ్ సచివాలయాలని అన్నమ య్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్,రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం,వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్,డిజిటల్ లైబ్రరీ, జగనన్న పాల వెల్లువ భవనాల సముదాయం, నూలివీడు రైతు గోడౌన్,పందికుంట గ్రామ సచివాలయం, గాలివీడు రైతు భరోసా కేంద్ర భవనాలను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేయాలన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను తిప్పుకోకుండా పనులను చేయాలని ఆయన ఆదేశించారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఆసరా కలుగుతుందన్నారు. రైతులకు అన్ని సేవలు వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలలో లభిస్తున్నాయన్నారు. ఇందులో కీయాస్క్, టి వి, లైబ్రరీ లు వుంటాయని రైతన్నలకు కావాల్సిన సమాచారం పొందవచ్చన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులను ఇక్కడ నుండే ఆర్డర్ చేసుకున్న 48 గంటల్లో పొందుచున్నారన్నారు. విత్తన పంపిణీ గ్రామ స్థాయిలోనే జరుగుతుందని పంట సాగు వివరాల నమోదును రైతు భరోసా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. గోరాన్ చెరువు గ్రామంలోని వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారం భంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యా కేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లును ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి,మండల జేసీఎస్ కన్వీనర్ లు ఖాదర్ మోద్దీన్ (ఎస్.కె), వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ నల్లాబత్తుని వెంకట రెడ్డి,వైస్ ఎంపీపీ గాలి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి, గోరాన్ చెరువు సర్పంచ్ దాదినేని దీప్తి, గాలివీడు సర్పంచ్ మిట్టపల్లె లక్ష్మీదేవమ్మ,వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మ అమరనాథ్ రెడ్డి,ఎంపిటిసి గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి,సర్పంచ్ లు ఉమాపతి రెడ్డి,ఉమా ప్రభాకర్, జానకిరామంజులు రెడ్డి, కామసాని కేశవ రెడ్డి,సచివాలయ కన్వీనర్ లు వెంకటాద్రి,బ్రహ్మానంద రెడ్డి,పూలికుంట హరినాధ రెడ్డి,వైకాపా నాయకులు మద్దిరాల భానుమూర్తి రెడ్డి,కసిరెడ్డి శివారెడ్డి,సచివాలయ కన్వీనర్ నిజామోద్దీన్, పాల్గొన్నారు.

ఉచిత మెగా ఆర్థో క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట, కోడూరు నియోజకవర్గ ప్రజలు ఉచిత మెగా ఆర్థో క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలి పారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి బర్డ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఈనెల 5వ తేదీన ఆకేపాడు గ్రామంలోని ఆకేపాటి ఎస్టేట్లో ఉచిత మెగా ఆర్థో క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో తిరుపతి,హైదరాబాద్,చెన్నై, నుండి మంచి నైపుణ్యం కలిగిన సుమారు 30 మంది డాక్టర్లు హాజరవుతారని ప్రజలందరూ దీన్ని సద్వినియో గం చేసుకోవాలని, అవసరమైన వారికి సస్త్ర చికిత్స కూడా ఉచితంగా చేయించే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పోలి మురళి ,సౌమిత్రి ,విశ్వనాథ రెడ్డి, దండు గోపి,జాహిద్ అలీ, పెంచలయ్య, రాఘువ పాల్గొన్నారు.

మిట్స్ లో ఘనంగా ఎలక్ట్రానిక్ డే

విశాలాంధ్ర -మదనపల్లె : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఐఈఈఈ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్) డే ను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం లో కలశాల ప్రొఫెసర్ బసాబి చక్రబర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం,ఐఈఈఈ సెక్షన్‌లు, స్టూడెంట్ బ్రాంచ్‌లు, అఫినిటీ గ్రూపులు మరియు సొసైటీ చాప్టర్‌ల నుండి ఐఈఈఈ సభ్యులు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడానికి చేతులు కలుపుతారు అని, ప్రపంచవ్యాప్తంగా ఇంజనీర్లు తమ సాంకేతిక ఆలోచనలను పంచుకోవడానికి సమావేశమైనప్పుడు వారి కి ఉన్న ఈ ఆలోచనలే నూతన పరిశోధనలకు నాది అవుతాయని ఆమె అన్నారు. మనం ఒక్కసారి అందరూ మనకు ఇష్టమైన ఇంటర్నెట్, వై ఫై మరియు బ్లూటూత్ యాక్సెస్ చేయలేని ప్రపంచాన్ని ఊహించండి, అది చాలా కష్టమన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ మరియు ఎలక్ట్రానిక్స్ టెక్నికల్ సాహిత్యం యొక్క అతిపెద్ద లైబ్రరీ గా ఐఈఈఈ ని చెపకోవచ్చని ఆమె అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోస్టర్ ప్రెసెంటేషన్, టెక్నికల్ క్విజ్, వర్క్షాప్ వంటి మొదలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము మరియు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమం లో కళాశాల ఐఈఈఈ కో-ఆర్డినేటర్ సి. కుమార్ పాల్గొన్నారు.

వడ్డేర చైతన్య సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో వడ్డేర చైతన్య సభ ను నిర్వహిస్తున్న సంద ర్భంగా వైసీపీ నాయకులను ప్రత్యేకంగా ఆహ్వా నించి సభ ను విజయవంతం చేయాలని వడ్డెర్ల సంఘ నాయకులు తెలిపారు. పీలేరు నియోజకవర్గంలోని వడ్లేర జాతి బిడ్డలను కె.వి. పల్లి మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి,పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య, హౌసింగ్ డైరక్టర్ నాగరాజమ్మ, రామక్రిష్ణ, బీసీ నాయకుడు బాలరాజు,ఎంపీటీసీ ఈశ్వరయ్య,నాగే శ్వర, హరిప్రసాద్, గడ్డం రెడ్డప్ప రెడ్డి,గడప, గడప కు తిరిగి ఆహ్వానించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ,మాజీ శాసనసభ్యులు జీ.వీ. శ్రీనాథ్ రెడ్డి ఏపీఎండీసీ డైరెక్టర్ శ్రీ హరిష్ రెడ్డి ,తదితరులు విచేస్తారని తెలిపారు.అలాగే గర్నిమిట్టలో కె.వి. పల్లి మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి చేతుల మీదగా నూతన హెయిర్ కట్టింగ్ షాపును ప్రారంభించడం జరిగింది.

క్రమశిక్షణతోనే గమ్యాన్ని చేరవచ్చు
ఎస్వి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ నాగ మల్లయ్య

విశాలాంధ్ర -గుర్రంకొండ: విద్యార్థులు క్రమశిక్షణ ముఖ్యమని ఆ క్రమశిక్షణ వారి జీవితాన్ని పురోగతికి తీసుకు వెళుతుందని ఎస్వీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాగ మల్లయ్య తెలిపారు. బుధవా రం స్థానిక ఎస్ వి డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవరించుకోవాలని సమాజంలో విద్యార్థుల ప్రముఖ పాత్ర వహిస్తున్నారని దేశం వారి భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు గొప్ప ఆశయంతో ప్రణాళిబద్ధంగా ముందుకు వెళితే ఎలాంటి ఆశయాన్ని అయినా కైవసం చేసుకోవచ్చన్నారు. 40 మందితో ప్రారంభించిన ఎస్వీ డిగ్రీ కళాశాల నేడు 400 మందితో ముందుకు సాగుతుందని గుర్రంకొండ ప్రజల ఆశీస్సులతో మంచి ఫలితాలు సాధిస్తున్నదన్నారు కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులకు క్రమశిక్షణ వైపు మంచి విద్యార్థి మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పురుషోత్తం రెడ్డి అధ్యాపకులు ఎండి జమీర్ నాయకులు శివశంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టపగలే ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని రాగిమాను తోగటపల్లి, హరిజన వాడా సమీపంలో మాండవ్య నది నుండి పట్ట పగలే అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వెళుతున్నారు. ఇందుకు కారణం చేతి వటాసుకి అలవాటు పడి పట్టించుకోవడం లేదనీ గ్రామస్తులు వాపోతున్నారు. గత 10 రోజులనుండి హిటాచీ తో రాత్రి వేళల్లో రాయచోటి ప్రాంతానికి తరలిం చడం జరుగుతున్నది. ఈ విషయాన్ని సంబందిత అధికారులకు కూడా తెలుపడం జరిగిం ది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. రాయచోటి ప్రాంతానికి చెందిన బలమైన అధికార పార్టీ కి చెందిన నాయకులు ఈ అక్రమాలకు పాల్పడు తున్నట్లు తెలిసింది. అంతే గాక గతంలో వరదలు వచ్చినప్పుడు ఏరు మీద ఉన్న బ్రిడ్జి కూడా కొట్టుకు పోవడం జరిగింది. దీంతో రాకపోకలు ఆగిపోవడం తో ప్రజలు చాలా ఇబ్బ దులకు గురైయ్యారు. దీంతో మట్టి రోడ్డు నిర్మించడం జరిగింది. ప్రస్తు తం రోడ్డు పక్కనే ఇసుక అక్రమంగా ఎత్తడం తో వర్షం పడి వరదలు వస్తె రోడ్డు తెగిపోయే ప్రమాదం ఉందని చొట్టుపక్కల గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఇసుక అక్రమరవాణాను ఆపాలని పలువురు కోరుతున్నారు.

నేడు జగనన్నకు చెబుదాం కార్యక్రమం

విశాలాంధ్ర కలిగిరి: నేడు జగనన్న కార్యక్రమం అంటే నేడు జగనన్న కార్యక్రమం పెడుతున్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి పిలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు కలికిరి మార్కెట్ యార్డ్ ఆవరణం నందు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష ఆధ్వర్యంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారము కొరకు చర్యలు తీసుకోబడునని కావున ఈ అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు.

ఉద్యాన పంటలపై ఏనుగులు దాడులు
భారీగా నష్టపోతున్న రైతులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలోని విపిఆర్ కండ్రిక గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీపురం, లక్ష్మీగార్డెన్ పరిధిలోని పేదల చెందిన మామిడి తోటలపైన, సాగునీటి పైపులను ఏనుగులు రాత్రి సమయాలలో వచ్చి దాడులు చేసి మామిడి కొమ్మలను, అరటి చెట్లను, సాగునీటి మోటార్ పైపులను ధ్వంసం చేస్తున్నాయి. 20 సంవత్సరాల నుండి సోలార్ కంచే ఏర్పాటు చేస్తాం అని ఫారెస్ట్ అధికారులు అంటున్నారే గాని ఇంత వరకు నెరవేర్చలేదు. సంబంధిత బాలపల్లి ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అనేకమార్లు ఏనుగులు మామిడి తోటలపైన, మోటారు పైపులపైన దాడులు కొనసాగుతున్నాయి.4 ఏప్రిల్ 2023న మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఏనుగులు వచ్చి దాడులు చేసి రైతులను నష్టపరిచాయి. మళ్ళీ1 నవంబర్ 2023 బుధవారం అర్ధరాత్రి మల్లెల పెంచలయ్య, చీకటి చంద్రశేఖర్ లకు చెందిన వ్యవసాయ మోటార్ పైపులను విరిచి వేశాయి.అల్లం చంద్రయ్య కు చెందిన అరటి చెట్లను ఏనుగులు ఉద్యాన పంటల పైకి రాకుండా నివారణ చర్యలు తీసుకోవడంలో ఉన్నత ఫారెస్ట్ అధికారులు ఘోర వైఫల్యం చెందారు. రైతులు ఆరుగాలం కష్టించి రెక్కలు ముక్కలు చేసుకుని పెంచుకున్న మామిడి చెట్లను, సాగునీటి మోటార్ పైపులను తుంటలు తుంటలుగా విరిసి వేసి నష్టపరచడంతో సంబంధిత రైతులు బోరున విలపిస్తున్నారు.ఏనుగులు దట్టమైన అడవులను వదిలి ఉద్యాన పంటల పై పడి లక్షలాది రూపాయలు విలువ చేసే మామిడి చెట్లను, అరటి చెట్లను, మోటారు పైపులను ధ్వంసం చేసి నష్టపరుస్తున్నాయి. మాకు జీతాలు వస్తున్నాయి సాలు, ఎవరెటు పోతే మాకేంటి అన్న ధోరణి ఉన్నత ఫారెస్ట్ అధికారులలో కొనసాగుతున్నది. ఇప్పటికీ అనే మార్లు ఏనుగులు దాడులు చేసి నష్టపరుస్తున్నాయని రైతులు ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఏనుగులు మామిడి, అరటి, మోటార్ పైపులను ధ్వంసం చేస్తున్నాయి. రైతులు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని ఆందోళన చెందుతున్నారు.వన్యప్రాణులు చనిపోతే వెంటనే సంబంధిత వారిపై కేసులు పెడతారు.రైతులకు చెందిన మామిడి తోటలను ,సాగునీటి పైపులను,అరటి చెట్లను ధ్వంసం చేసి నష్టపరిచిన సమయంలో ఎవరి పైన కేసులు పెట్టాలని ప్రశ్నిస్తున్నారు. మామిడి తోటల వద్ద ఎప్పుడు ఏ టైం లో ఏమి జరుగుతుందోనని భయపడుతూ కాలం వెల్లదీస్తున్నారు. పోతే రైతుల ప్రాణాలే పోతాయి, ఫారెస్ట్ ఉన్నత అధికారుల ప్రాణాలు పోవు అనే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న సందర్భంగా ఫారెస్ట్ అధికారుల తీరు కొనసాగుతున్నదని విమస్తున్నారు.ఏనుగుల దాడులపై బాలపల్లి ఫారెస్ట్ రేంజర్ ను వివరణ కోరగా ప్రస్తుతం బడ్జెట్ లో నిదులు లేవు.నిదులు వచ్చిన వెంటనే ఫారెస్ట్ ఉన్నత అధికారుల అద్వర్యంలో ఏనుగులు రాకుండా నివారణ చర్యలు చేపడతామని సమాధానం ఇచ్చారు.ఏనుగులు దాడి చేసిన ప్రాంతానికి అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్ట పరిహారం పై అంచనాలు వేస్తున్నారని ఫారెస్ట్ రేంజర్ తెలిపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏనుగులు ఉద్యాన పంటల పైకి రాకుండా, రైతుల ప్రాణాలను బలి తీసుకోక ముందే నివారణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

పురందేశ్వరిని కలిసిన మలిశెట్టి వెంకటరమణ

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలి శెట్టి వెంకట రమణ గురువారం రాజంపేటకు వచ్చి నటువంటి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చడం జరిగినది. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకట రమణ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గనికి ,రాజంపేట పార్లమెంటు కు జరిగిన అన్యాయా న్ని వివరించడం జరిగింది. రాజంపేటలో సరైన డయాలసిస్ సెంటర్ లేక నెలకు 30 మంది చనిపోతున్నారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డు లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేయడం జరిగింది. అదే విధంగా అన్నమయ్య డ్యాం తెగిపోయి ఎంతోమంది పేదవారు ఈరోజుకి కూడా తాత్కాలిక షెడ్లలో ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని తెలియజేశారు. పురందేశ్వరిని రాజంపేట సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్నమయ్య డ్యాం వరద బాధితులకు న్యాయం చేయాలని మలిశెట్టి వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర పంతులు, ఆచారి, కిషోర్, చౌదయ్య, జనసేన వీర మహిళ జడ్డ శిరీష పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -గుర్రంకొండ: అభివృద్ధికి పట్టం కట్టాలని పీలేరు శాసనసభ్యులు రామ చంద్ర రెడ్డి బుధవారం గుర్రంకొండ మండలంలో నడిమి కండ్రిక గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీనమైన మైనార్టీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఇంట ఎవరి సిఫారసు లేకుండానే సంక్షేమ పథకాలు చేర్చే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గంలో ఏ గడపకు వెళ్ళిన సంక్షేమ పథకాలతో కలకలలాడుతున్నాయని తెలిపారు . నడిమి కండిక గ్రామంలో ఆర్ వి కె చైర్మన్ జయచంద్రారెడ్డి తనయుడు సుధీర్ రెడ్డి ప్రజలు అందిస్తున్న సేవలను అభినందించారు . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు అప్పల అలియాస్ యోగేంద్ర గుర్రంకొండ మాజీ సర్పంచ్ జామీర్.అలీ ఖాన్ సింగల్ విండో డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి సర్పంచ్ మస్తాన్ రెడ్డి ఏంపీటీసీ కదిరుల్ల నాయిని శివశంకర్ నాగేంద్ర కుమార్ జ్యోతి రెడ్డి ప్రభాకర్ వైస్ ఎంపీపీ కరుణాకర్ సాంబశివరెడ్డి తాసిల్దార్ ఖాజాబీ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఎం ఉపాధి కల్పన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని నియోజకవర్గంలోని 5 మండలాలు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వే ల్, పుల్లంపేట, పెనగలూరు మండలాల పాడి రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం రెవిన్యూ కార్యాలయం లో పశుసంవర్ధక శాఖ ఏడి సురేష్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడి సురేష్ రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఒక్కొక్క పాడి రైతుకు 35% రాయితీతో లక్ష రూపాయలు వరకు బ్యాంకులు ద్వారా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెడ్పిటిసి రత్నమ్మ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్లై, రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ విజయభాస్కర్ రావు, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక అధికారి భువనేశ్వరి, డాక్టర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక సిఎల్ఆర్సి కార్యాలయ సమావేశ భవనంలో గురువారం పీలేరు ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగాయి. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా మల్లెల జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా రామాంజులు, నాగరాజు, జానం గంగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జలకనూరి చంద్రశేఖర్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవి కిషోర్, కోశాధికారిగా గండికోట వెంకటేష్, జాయింట్ సెక్రటరీలుగా రామచంద్ర, తులసి కృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులుగా పఠాన్ జాకీర్, గౌరవాధ్యక్షులుగా ఎస్. ఖాదర్ బాషా, గౌరవ సలహాదారుగా జమీల గౌస్, న్యాయ సలహాదారుగా హారీష్ అలీ, పదిమంది ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను సమన్వయ పరుస్తూ సమిష్టిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా అర్హులైన సభ్యులకు ప్రభుత్వ ఇండ్లు, ఇళ్ల పట్టాలు ఇప్పించుట, వారి పిల్లల చదువులకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ కల్పించుట ఇతర సమస్యలపై పోరాడుతామని అన్నారు. పై ఎన్నికలు సీనియర్ జర్నలిస్టు పఠాన్ జాకీర్, అల్తాఫ్ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగాయి.

నూతన గృహ ప్రవేశ వేడుకల్లో సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గురువారం మధ్యా హ్నం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్ లక్ష్మీపురం లో కొండా వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై కొండా వెంకట్రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

విశాలాంధ్ర-రాయచోటి: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి మూడు రోజులు జైలు శిక్ష మరో ఇరువురికి ఒక్కొక్కరికి 10500 రూపాయలు జరిమానా రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఇశ్రాత్ ఫాతిమా గురువారం విధించినట్లు ఎస్సై ఎస్ఎండి షరీఫ్ తెలి పారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మం డల పరిధిలో మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కేసులు న మోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహ నాలు నడిపితే చట్టరీ త్యా నేరమని అటువం టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .

పాస్ పోర్టు పోయినది

అన్నమయ్య జిల్లా పుల్లంపేటకు చెందిన మినికు చిన్నయ్య తండ్రి మినికు నరసింహులు, డోర్ నెంబర్ 3/34-A వల్లూరు పల్లి (విలేజ్) కొమ్మన వారి పల్లి (పోస్ట్) పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ఇటీవల వల్లూరుపల్లి మా ఇంటి నుండి పాస్ పోర్ట్ జిరాక్స్ కోసం ఆటోలో పుల్లంపేట జిరాక్స్ సెంటర్ కు వెళుతుండగా మార్గమధ్యంలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. చుట్టుపక్కల ఎంత వెతికిన కనిపించలేదు.నా పాస్ పోర్ట్ నెంబర్.L1169049. ఈ పాస్ పోర్ట్ ఎవ్వరికైనా దొరికినయెడల పై అడ్రసుకు గాని లేదా క్రింది ఫోన్ నంబరుకు సమాచారం ఇవ్వగలరని మనవి. ఫోన్ నెంబర్ 8096600171.

మద్యంలో దోచుకుంటూ చంద్రబాబుపై కేసా..

విశాలాంధ్ర-రాయచోటి: టిడిపి బీసీ సాధికార సమితిలిపాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తన మద్యం దోపిడీకి పనికొస్తాడని ఏరి కోరి తెలంగాణ నుంచి వాసుదేవరెడ్డిని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా నియమించారు తెలిపారు. కల్తీ మద్యం అమ్ముతూ దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యం పాడు చేశారు 30 వేలమంది బలైపోయారని తెలిపారు. నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్షల కోట్లు దోచుకున్నటువంటి ప్రభుత్వం మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడని అనడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రభుత్వంలో కల్తీ మద్యం తప్ప మన రాష్ట్రంలో ఈ ప్రభుత్వం తయారు చేసే మద్యం తప్ప మరి వేరే బ్రాండ్లు మద్యం దొరకడం లేదు , ఈ కల్తీ మద్యం బ్రాండ్లతో మహిళల మాంగల్యాలను తెంచేశారు. ఇలాంటి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఏదో చేశాడంటూ కేసు పెట్టడం పైశాచిక ఆనందం, అధికారంలోకి వస్తానే మధ్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని ఫైవ్ స్టార్ హోటల్ కి పరిమితం చేస్తానని ఎన్నికల ముందు ఊరూరు తిరిగి హామీలు ఇచ్చి ఎందుకు మడమ తిప్పారు, మద్యనిషేధం చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని కూడా ప్రమాణం చేశాడు ఇప్పుడు మీరు జనాల్లోకి ఓట్ల కోసం ఎలా ప్రజల్లోకి వెళ్తారు, చంద్రబాబు నాయుడుకి బెయిల్ వస్తుందని భయంతోనే ఈ ప్రభుత్వం దోచుకుంటున్న మద్యం కుంభకోణాన్ని చంద్రబాబు మీద ఎందుకు నెట్టారు ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అడ్డగోలు కేసులు పెట్టి తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప ఈ ప్రభుత్వం సాధించింది అంటూ ఏమీ లేదు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని అణిచివేచి లక్ష్యంగా కొల్లు రవీంద్ర గారి పై తప్పుడు కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం ఈ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలకు పాల్పడిన తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు, చిత్తూరు పార్లమెంట్ పాల ఏకరి కన్వీనర్‌లిమల్లారు దేవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న చంద్రబాబు నాయుడు పై ఒక్క రూపాయి కూడా అవినీతి చేశాడని ఇంతవరకు రుజువు చేయలేకపోయారు, చంద్రబాబు నాయుడు గారికి మధ్యంతర బెయిల్ వచ్చిన తర్వాత ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం రాజకీయ సభలో పాల్గొనకూడదని ప్రెస్ మీట్ లు పెట్టకూడదు అంటూ హైకోర్టులో పెటిషన్లు వేసి ఈ ప్రభుత్వం పిరికితనాన్ని బయట పెట్టుకున్నారు..

పురందేశ్వరిని కలిసిన యల్లటూరు శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-రాజంపేట :జిల్లాల పర్యటనలో భాగంగా రాజంపేట నియోజకవర్గం విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని గురువారం తోట కళ్యాణమండపం వద్ద డిఆర్డిఏ మాజీ రాష్ట్ర అధికారి, రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు వెల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు. భ్రష్టు పట్టిన నేటి రాజకీయ వ్యవస్థలో యల్లటూరు వంటి విద్యావంతులు రాజకీయాల్లోకి రావడం అవసరమని పురందేశ్వరి సూచించారు. నియోజకవర్గం లోని పలు సమస్యలు శ్రీనివాసరాజు పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ బిజెపి, జనసేన పొత్తులతో రానున్న ఎన్నికలలో విజయకేతనం ఎవరు వేయడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, నాగోతు రమేష్ నాయుడు, జనసేన నాయకులు సింగంశెట్టి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టెన్షతో రేషన్... జనం పరేషాన్..కదలని బియ్యం సరఫరా బండి!!

విశాలాంధ్ర-వాల్మీకిపురం:ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం గత మూడు నెలలుగా క్రమంగా నీరు కారుతోంది .బియ్యం సరఫరా వాహనాలు నిలిపివేయడంతో జనం నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఎప్పుడు ఎలా అంటూ రేషన్ సరుకులు తీసుకునేందుకు నానా తంతా పడుతున్నారు.రేషన్ షాపుల వద్ద పడి కాపులు కాస్తున్నారు.గతంలో వాహనాల ద్వారా తమకు కేటాయించిన ప్రాంతాలవారీగా సరఫరా చేసేవారు.ఆయా ప్రాంతాల ప్రజలు ఆ రోజుల్లో ఇళ్ల వద్ద ఉండి సరుకులు తీసుకునేవారు.దీనికి అలవాటు పడ్డ జనం ఒక్కసారిగా వాహనాలు నిలిపివేయడంతో షాపులలో తీసుకోవాలి అని, ఏ షాపులో తీసుకోవాలో ఎప్పుడు తీసుకోవాలో అర్థం కాక అయోమయంలో పడ్డారు.మూడు నెలలుగా వాహనాలకు ఏ విధంగా సరుకుల సరఫరా అధికారులు అలాట్మెంట్ జరిగేదో అదే విధంగా ప్రస్తుతం అలాట్మెంట్ ఇస్తున్నారుఅధికారులు.అయితే ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే సరుకుల సరఫరా కార్యక్రమం సుమారు 20 రోజులు కొనసాగేది.ప్రస్తుతం అలాట్మెంట్ రెండు షాపులకు ఓ మూడు రోజులు చొప్పున క్రమేనా అన్ని షాపులకు విడతల వారీగా కేటాయించడం జరుగుతుంది.అయితే ఏ చౌక దుకాణాలలోనైనా ఏ ప్రాంతం అయినా సరుకులు తీసుకోవచ్చు అనే విధానంతో ముందు ఏ షాపు కేటాయింపు జరుగుతుందో ఆ షాపులో రద్దీ ఎక్కువ అవుతుంది.అందరూ తీసుకోవచ్చు అని జనం ఒక్కసారిగా వస్తున్నారు .ఉదయం 6 నుండి రాత్రి 9 వరకు చౌక దుకాణంలో సరఫరా ఇస్తున్నారు . దీంతో ఇటు ప్రజలు అటు చౌక దుకాణ డీలర్లు ఇబ్బందులకు గురి అవుతున్నారు సుమారు 15 రోజులు సరుకులు ఇచ్చే డీలరు రెండు మూడు రోజుల్లోనే స్టాక్ ఉన్నంత ఇవ్వడం జరుగుతుంది. జనం ఎక్కువ సంఖ్యలో రావడం అప్పుడప్పుడు సాంకేతిక కారణాల తో ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇది ఇలా ఉండగా పంచాయతీ పరిధిలో గల గొల్లపల్లె ,ప్యారం పల్లి, దండువారి పల్లె, నా గమ్ వారి పల్లె ప్రాంత లలో గతం నుండి అందుబాటులో చౌక దుకాణం లేకపోవడంతో వాల్మీకి పురానికి రావాల్సి వస్తోంది.గ్రామాల వారు మరింత ఇబ్బందులకు గురి అవుతున్నారు.అలాగే పట్టణంలో నిర్వహిస్తున్న చౌక దుకాణాలు చాలా వరకు కూత వేటు దూరంలో ఒకే ప్రాంతంలో ఉండడం గమనార్హం .పట్టణంలో ఎన్టీఆర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కొత్త ఇందిరమ్మ కాలనీ, తిరుపతి రోడ్డు, మదనపల్లె రోడ్డు, రైల్వే స్టేషన్ సమీప ప్రాంత వాసులకు దగ్గరలో ఒక్క చౌక దుకాణం కూడా లేకపోవడం రద్దీకి కారణం అయ్యింది. ముఖ్యంగా గ్రామస్తులు దూర ప్రాంతాల వారు చౌక దుకాణాల వద్దకు వచ్చి ఒక్కోసారి సాంకేతిక కారణము లేక జనం రద్దీనో ఉంటే వెనుతిరిగి పోతున్నారు.ఇన్ని ఇబ్బందులు భరించలేము గతంలో వలే ప్రాంతాలవారీగా నైనా లేక అన్ని చౌక దుకాణాలలో ఒకేసారి అలాట్మెంట్ కేటాయింపు చేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు .సమస్యను సంబంధిత అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

వాల్మీకిపురం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం:వాల్మీకిపురం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని మండల సమావేశంలో ప్రజా ప్రతినిధులు కోరారు.గురువారం వైస్ ఎంపీపీ వెంకట్ రమణ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ రెండు మూడు నెలల వ్యవధిలో జరిగే సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు గైర్హాజరు అవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు .సర్పంచులు, ఎంపీటీసీలు తమ తమ ప్రాంత సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించే దిశగా సమావేశం జరుగుతుందని అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా సర్పంచులు ఎంపీటీసీలు ఉండాలని ఇలా హాజరు కాకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం మాట్లాడుతూ ఈ సమావేశ వేదిక అభివృద్ధి చాటే విధంగా ఉంటుందని జరిగిన అభివృద్ధి తెలుస్తుందని అన్నారు .జిల్లా కేంద్రమైన రాయచోటికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే వాల్మీకిపురం నిమ్మనపల్లి బస్సు నడపాలని ఆయన కోరారు.జెడ్పిటిసి సభ్యురాలు నిర్మల మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత ప్రజాప్రతినిధులైన సర్పంచులు ఎంపీటీసీలు వహించాలని అన్నారు.వాల్మీకిపురం తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ మండలంలో 42 చౌక దుకాణాలు ఉన్నాయని కొద్దికాలం గా బియ్యపు సరఫరా వాహనాలు 8 ఉండగా ఆరుగురు రాజీనామా చేశారని ఈ కారణంగా రేషన్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని చౌక దుకాణాలలో సరుకుల సరఫరా ఇస్తుండడం కొంత ఇబ్బందికరంగా మారిందని అతి త్వరలో పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మిగిలిన ఆరు వాహనాల కు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు పేర్లు ఇచ్చి నమోదు చేసుకుంటే వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు .ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులకు సూచనలు ఇస్తూ మండల అభివృద్ధికి బాధ్యత తో సహకరించడం జరుగుతుందని అలాగే ప్రజా ప్రతినిధులు సహకరిస్తున్నారని మండలాన్ని అభివృద్ధి పరంగా అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రతి సమస్యను శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.సమస్యల పట్ల ఎమ్మెల్యే తక్షణం స్పందించి సంబంధిత శాఖ అధికారులకు సూచనలు ఇస్తున్నారని అన్నారు .హౌసింగ్ శాఖ ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీలు అసంపూర్తిగా ఉన్నాయని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని అలాగే సంబంధిత శాఖ అధికారులు లబ్ధిదారులకు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని శాఖ సంబంధిత పథకాలు తెలియపరిచారు.అలాగే పశువర్ధక శాఖ ,విద్యుత్ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ ,శిశు సంక్షేమ శాఖ ,తదితర శాఖల అధికారులు హాజరై తమ శాఖల గురించి పూర్తిగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లంకి నర్సింలతోపాటు అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

సీఎం జిల్లాలో కరువు ఛాయలు..సహాయ చర్యలు ఏవి

కరువు, స్థానిక సమస్యలపై సిపిఐ పోరుబాట

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఉద్ఘాటన

విశాలాంధ్ర-బద్వేల్ : జిల్లాలో వర్షాభావ కారణంగా కరువు చాయలు అలుముకున్నాయని జిల్లాలో ఏ ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం సిగ్గుచేటని తక్షణమే కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు ఏరియా కార్యవర్గ సభ్యుల సమావేశం పడిగే వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ వరుస కరువులు వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతు తీవ్రంగా నష్టపోతున్నారని అకాల వర్షాలు ఒక వైపు అతిగా వచ్చే వర్షాలు మరోవైపు ఉండటం కారణంగా రైతులు ఏ పంటలు వేయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే వేసినటువంటి అనేక రకాల పంటలు చేతికందగా గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సచివాలయాల పరిధిలో రైతు భరోసా కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ అవి కేవలం భరోసా నిధులు ఇవ్వటానికే ఉందని కానీ రైతు లక్షల రూపాయలు హెచ్చించి అనేక పంటలు పండించి నష్టపోయినప్పటికీ పరిహారం అందజేయడం లేదని పత్తి వేరుశనగ లాంటి పంటలు వేసిన రైతులకు కన్నీరు మిగిలిందని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయానమా జిల్లా వాసి అయినప్పటికీ ఏ ఒక్క మండలాన్ని కరువు మండలం గా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. అందుకే సిపిఐ బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 5 నుండి 14వ తేదీ వరకు అన్ని మండల పట్టణ కేంద్రాల్లో కరువు సమస్యలతో పాటు స్థానిక సమస్యలను గుర్తించి అర్జీల రూపంలో సంబంధిత అధికారులకు అందజేసి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు, పివి రమణ సుబ్బారెడ్డి, కేశవ చెన్నయ్య పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌కు ప్రైవేట్ విద్యాసంస్థలు సహకరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలో గురువారం ఉక్కు ఉద్యమానికి జరగబోయే బందుకు సహకరించాలని విద్యాసంస్థల అధినేతలను అలాగే ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని, డిగ్రీ కళాశాల అసోసియేషన్ శ్రీహరి సుబ్బారెడ్డిని, స్కూల్ అసోసియేషన్ జోగి రామిరెడ్డిని కలిసిన విద్యార్థి యువజన సంఘాల నాయకులు కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని , ఇంకెంతకాలం విద్యార్థుల జీవితాలను చీకటి రోజుల్లోకి నెట్టు వేస్తారని నవంబర్ 8 న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ రాజేంద్ర, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ కుమార్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు దస్తగిరి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓ నాగేంద్ర, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దం కు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, కేంద్ర ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితమయ్యాయన్నారు. బ్రాహ్మిని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకు స్తాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యంతో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్తాపన 8800 కోట్లతో చేసిన తొలి విడుదల 3300 కోట్ల పెట్టుబడి పెట్టి ఏటా 10లక్షల టన్నులతో చేసిందన్నారు . అన్ని గాలి మీద నీటి బుడగలే సీమ ప్రాంత ప్రజలను ఆంధ్రప్రదేశ్ ని మోసం చేస్తున్న పాలక ప్రభుత్వాల ప్రతినిధులు మాత్రం వ్యక్తిగత రాజకీయ స్వార్థాలలో మేడలు కడుతున్నారు సీమలో డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఏంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌కు వలస వెళుతున్నారని, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమనే పరిశ్రమ పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే నీళ్లులేక వర్షాలు లేక కరువుతో వున్నా ఈ ప్రాంతం కడప ఉక్కు పరిశ్రమా వస్తే భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాది దొరుకు తుందన్నారు. అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి నవంబర్ 8 నా జరిగే బంద్ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చరు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కె తలమాణికంగా వున్నా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయడానికి కేంద్ర సిద్దపండిదని, అయితే ఛత్తిస్‌ఘడ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని కేంద్ర బిజెపి నాయకత్వం అక్కడ దొరికే ఇనుప ఖనిజం తో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగం లో నిర్మిస్తామని ఎన్నికల వేల హామీలు ఇచ్చిందన్నారు.కాబట్టి ఇదంతా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయాలా కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం విశాఖ ఉక్కును బలి చేస్తున్నారని దీని తిప్పి కొట్టెందుకు నవంబర్ 8న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ ను జిల్లాలో ప్రతి మూల ప్రతి విద్యార్థి సంస్థ ఉద్యమ నిలయాలుగా మార్చాలని అభివృద్ధి కాంక్షించే మేధావులంతా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సునీల్, నగర ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివశంకర్, అధ్యక్షులు బి.అరుణ్, పీడీఎస్‌యు కార్యదర్శి శ్రీనాథ్, డీవైఎఫ్ఐ నరగ కార్యదర్శి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

ఏఐటీయూసీ, ఏపీ రైతు సంఘాల పిలుపు

విశాలాంధ్ర -మదనపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ 5వ తేదీన ఆదివారం మదనపల్లి ఎస్ టి యు రెడ్డి భవన్ లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న జిల్లా స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఏఐటీయూసీ ఏపీ రైతు సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 28-29 తేదీల్లో విజయవాడ లో మహాధర్నా నిర్వహిస్తున్నారని, ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 5వ తేదీన కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడిగా మదనపల్లి లో సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సు కు ఆహ్వానితులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, ఏపీ రైతు రాష్ట్ర నాయకులు కాటమయ్య పాల్గొంటారని తెలిపారు . దేశంలో వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతో కొత్తగా వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వాలు కల్పించలేదని వారు ఆరోపించారు. కొన్ని సంస్థల సర్వేలలో పంటలకు 38 శాతం తక్కువ ధరలు అందిం చడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని తేలిందని తెలిపారు. రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు, వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చేందుకు స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న హామీని తుంగలో తొక్కిందని అన్నారు. నూతన విద్యుత్ చట్టాన్ని నాలుగు లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లో వైఫల్యం చెందారని ఆరోపించారు.ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఆదివారం మదనపల్లి లో జరిగే సదస్సు లో జిల్లాలోని కార్మిక వర్గం రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు ఖాదర్ భాషా, తిరుమల, అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

మహీ డాన్స్ స్టూడియో ప్రారంభోత్సవంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం కొత్తపేట రోడ్ రాజు ఒలింపియాడ్ స్కూల్ దగ్గర మహేంద్ర ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన మహీ డాన్స్ స్టూడియో ప్రారంభోత్సవంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలియజేస్తూ డాన్స్ రంగంలో పిల్లలకు మంచి డాన్స్ లు నేర్పించి కాంపిటీషన్స్ లో పాల్గొని బహుమతులు సాధించి, సినిమాలలో డాన్స్ అవకాశాలు మన రాయచోటి పిల్లలకు వచ్చేలా తీర్చి దిద్దాలని తెలిపారు. అందరి మన్ననలతో దిన దినాభివృద్ధి చెందాలని ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట విద్యార్థులు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: నవంబర్ 1 స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేట నందు జిల్లా స్థాయి టెన్నికాయిట్ అండర్ 17 మరియు అండర్ 14 జరిగిన పోటీల యందు మంచి ప్రతిభ కనబరిచి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అండర్ 17 విభాగమునందు ఎస్ .శ్రావణి ఎస్ .శామీర్ ఏ .నాగ ప్రణీత్ రెడ్డి మరియు అండర్ 14 విభాగము నందు పి .యాసిన్ కే .అరాఫత్ ఎస్ .వెంకట శివకుమార్ వి .మహేంద్ర వి. రంజిత్ .శ్రీ పూజ ఎంపికయ్యారు అదేవిధంగా అక్టోబర్ 30వ తారీఖున పొద్దుటూరు మున్సిపల్ గ్రౌండ్ జరిగిన బాల్ బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి పోటీల యందు అండర్ 17 విభాగంలో డి.శివరాం సి. అవినాష్ మరియు అండర్ 14 విభాగంలో శ్రీ పూజ ఎన్. రుషి ఇంద్ర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శివకుమార్ రెడ్డి విద్యార్థులను అభినందించారు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడానికి కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఏ జగదీశ్వరయ్య మరియు సిబి మనోహర్ రెడ్డి లను పాఠశాల సిబ్బంది మరియు ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.

అసత్య ప్రచారం తగదు..

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడప నగరంలోని మాసా పేటలో ఉన్న పురాతనమైన శ్రీసీతా రాముల, శివాలయం ఆలయాల తొలగింపుపై కొంత మంది అసత్య ప్రచారం చేయడం తగదని ఆలయ కమిటీ ధర్మకర్త గున్న గంగాధర్, ఆలయ కమిటీ గౌరవ సలహా దారులు చిగురుపాటి త్యాగరాజులు అన్నారు. గురువారం స్థానిక మాసాపేటలోని శ్రీ సీతారాముల దేవాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఆలయం పునర్ నిర్మించడం, కోసం స్థానికులకు పట్టాలు ఇప్పించడం వంటివి కమిటీ సభ్యులుగా తాము చేస్తామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ స్థానికులకు, ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారన్నారు. ఆలయ స్థల ఆక్రమణ దారులు విద్వేషాలనురెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అక్రమించిన స్థలాలను అనుభవిం చేందుకు ఆలయ పునర్నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రోడ్డు వెడల్పులో స్థలాలు పోయిన వారికి,ఆలయపునర్నిర్మాణానికి కమిషనర్ సహక రిస్తున్నారని54 సెంట్లు ఆలయ స్థలాన్ని స్వాధీనం చేసుకొని అభి వృద్ధి చేసేందుకు రూ.30లక్షలు మంజూరు చేసిన కమిషనర్ను అభినందించారు. ఆలయపునః నిర్మాణం కోసంస్వచ్ఛందంగా ఆక్రమించిన స్థలం ఇస్తామని స్థానికులు 2010లో సంతకాలు, వేలిముద్రలు వేసిన పత్రాలు కమిటీ వద్ద ఉన్నాయని తెలిపారు. 2020లో మేయర్ సురేష్ బాబుతో ఈ విషయంపై చర్చించామన్నారు. ఎండోమెంట్, సీడీఎం కార్యాలయానికి లేఖలు వచ్చేలా కృషి చేశారని చెప్పారు.ఇళ్ల పట్టాలు ఇస్తామని డిప్యూటీ సీఎం అంజాద్బాషా,మేయర్ సురేష్ బాబులు మున్సిపల్ సమావేశంలో చెప్పారని గుర్తు చేశారు.ఆలయ స్థలాన్ని ఆక్రమించిన వారి నుంచి స్వాధీనం చేసుకొని పునర్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఆక్రమణలను తొలగిస్తుంటే ఆలయాన్ని తొలగిస్తున్నారంటూ దుష్ప్ర చారాలు చేస్తున్నారని ఆరోపించారు.కార్యక్రమంలో ఆలయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రక్తహీనతకు మేలైన చికిత్స ఐరన్ సుక్రోజ్ -డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమస్యల్లో ఒకటైన రక్తహీనత, ఐరన్ సుక్రోజ్" సూదిమందుతో నిర్మూన సాధ్యమని డాక్టర్ రమేష్ రెడ్డి సూచనలిచ్చారు.గురువారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రదానవైద్యాధికారి రమేష్ రెడ్డి రక్తహీనత తో ఉన్న పరిసరప్రాంత గర్భిణీ స్త్రీలకు సూచన సలహాలతో పాటు గర్భిణీలకు రక్తవృద్ధికి సహకరించే "ఐరన్ సుక్రోజ్" సూదిమందు సెలైన్ సాధన ద్వారా ఇవ్వడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రక్తహీనత అవగాహన లోపముతో కూడిన ఒక సామాజిక సమస్య ,ఈ సమస్య గర్భిణీల్లో ఉంటే, గర్భిణీ స్త్రీ పిండం పై తీవ్రచెడు ప్రభావం వాటిల్లి నెలలు నిండకనే కాన్పులు,తక్కువ బరువుతో శిశుజననం,వంటి సమస్యలతో పాటు మాతశిశు మరణాలు కూడా జరగవచ్చునని, కావున ప్రతి గర్భిణీస్త్రీతాజా ఆకుకూరలు కాయ గూరలుపండ్లు,పాలు,గ్రుడ్లు ,తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు తినాలి అని ,అప్పుడే.ప్రతి తల్లి మేలైన ఆరోగ్యవంతమైన శిశువుని ,కుటుంబానికి అటు సమాజానికి ఇవ్వగలుగుతుందని డాక్టర్ రమేష్ రెడ్డి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సలహాలిచ్చారు.కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ,స్టాఫ్ నర్స్ శిరీష,సునీత పాల్గొన్నారు.

మద్యం కంపెనీల మంజూరు విషయంలో అక్రమ కేసులు పెట్టడం నీచమైన చర్య



విశాలాంధ్ర-నందలూరు : గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో అనేక రకాల నకిలీ, పిచ్చి బ్రాండ్లతో మద్యం పంపిణీ చేసి ప్రజల జీవితాలతో ఆడుకోవడమే కాకుండా వేలాది మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకోవడమే కాకుండా, లక్షలాదిమంది ప్రజలు అనారోగ్యం పాలు చేసి,ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం మీ సైకో, నియంత పాలనకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ సమ్మెట శివప్రసాద్ తీవ్రంగా ఆరోపించారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సూచనల మేరకు గురువారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు దండుకొని కనీసం మద్యం షాపుల్లో డిజిటల్ కరెన్సీ లేకుండా కేవలం నగదు లావాదేవీలు జరిపి లక్షల కోట్ల కుంభకోణాలు చేసిన మీరా ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, బడుగు బలహీనవర్గాలకు చెందిన మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్రల మీద తప్పుడుకేసులు పెట్టడం హాస్యాస్పదమని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహిస్తుందన్న నెపంతో మీరు, మీ బినామీల పేరుమీద వివిధ రకాల పిచ్చి బ్రాండ్లతో డిస్ట్రిలరీ కంపెనీలను మీ అనుయాయులకు ధారాదత్తం చేసింది కాక ఈరోజు మాజీ ముఖ్యమంత్రివర్యులు, మాజీ మంత్రివర్యులు మీద తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సభమని వారు నిలదీశారు. కానీ న్యాయం బ్రతికేవుందని ఈరోజు ఆయన మధ్యంతర బెయిల్ పై విడుదల కావడమే నిదర్శనం. కేవలం బడుగు బలహీన వర్గాల నాయకుడైన కొల్లు రవీంద్ర అభ్యున్నతిని అణచివేయడం కోసమే దొంగ కేసులు నమోదు చేసి వారిని ఇబ్బంది పెడుతున్నావు. భవిష్యత్తులో దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు తీవ్రంగా హెచ్చరించారు.